మెలియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటుపై

అసెంబ్లీలో తీర్మానం చేయాలి

సారవకోట మార్చి 17 (ఆంధ్రప్ర) మెళియాపుట్టి కేంద్రంగా ఐ టి డి ఏ ఏర్పాటుక ు అసెంబ్లీలో తీర్మానం చేయాలని విజయవాడలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం నాడు భారీ ర్యాలీ,ధర్నాను నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బోయ వాల్మీకులను మరియు శ్రీకాకుళం జిల్లా వడ్డీ కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చరాదు అని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి పేర్కొన్నారు. ధర్నాకు సంఘీభావం తెలిపిన సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ అధికార ప్రతినిధి పి.ప్రసాద్. సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడ రైల్వేస్టేషన్ దగ్గర నుండి ధర్నా చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి ధర్నా చౌక్ వద్ద ధర్నా చేశారు.ఈధర్నాను ఉద్దేశించి యోగి శ్రీకాకుళ సాయుధ గిరిజన రైతాంగ పోరాటం తర్వాత దేశవ్యాప్తంగా ఆదివాసీలకు ఐటిడీఏలు వచ్చాయి అయితే శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ లేకపోవడం బాధాకరమైనదని ఆయన ఆవేదన చెందారు.జగన్మోహన్ రెడ్డి ప్ర భుత్వం జిల్లాల విభజన సమయంలో ప్రజల అభిప్రాయాలు పరిగణలోకి తీసు కోలేదని ఇప్పుడున్న శ్రీకాకుళం జిల్లా ఎనిమిది నియోజకవర్గాలతో ఏర్పడ్డది 16 మండ లాల్లో ఆదివాసీలు సుమారు రెండు లక్షలు ఉన్నారు.ఐదు సబ్ ప్లాన్ మండలాలు ఉన్నాయి. ఒక్కటంటే ఒక్క గ్రామం 5వ షెడ్యూల్లో లేకపోవడం విచారకరమని అన్నారు. తక్షణమే మెలియాపుట్టి కేంద్రంగా ఐటిడిఏ ఏర్పాటుకు అసెంబ్లీలో తీర్మానం చేసి ఆదివాసి గ్రామాలను ఐదువ షెడ్యూల్లో చేర్చాలని డిమాండ్ చేశారు.అలాగే శ్రీకాకుళం జిల్లాలో బెంతు ఒరియాలు లేరని గతంలో తప్పుడు ఎస్టి కులధ్రువీకరణ పొంది బెంతు ఒరియాలుగా చెప్పుకుంటున్న వారంతా కూడా బీసీఏ కులానికి చెందిన వారిని గతంలో గిరిజన సంస్కృతిక సాంప్రదాయాల ఆచార వ్యవహారాల అధ్యయన కమిటీ అధ్యయనం చేసే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు.ఆదివాసీలకు రూల్ ఆఫ్ రోస్టర్ ఆరు శాంతం ఉంటే అందులో కూడా దొంగ సర్టిఫికేట్లతో నాలుగు శాతం గిరిజనేతరలు ఉద్యోగాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఆదివాసి సమస్యలపై ప్రశ్నిం చడానికి ఆదివాసిలకు శ్రీకాకుళం జిల్లాలో ఒకఎస్టి నియోజకవర్గ కూడా లేకపోవడం అన్యాయం అన్నారు.అన్ని విధాలుగా ఇప్పుడున్న జిల్లాకు మెలియాపుట్టికేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటుకు భౌగోళికంగా అన్ని మండలాలకు మధ్యంతరంగా ఉంటుందని అన్నారు. గిరిజనేతర కులాలను షెడ్యూల్ తెగల జాబితాలో చేర్చాలని రాజకీయ నాయకులు ఓట్ల కోసం అనేక తప్పుడు ప్రయత్నాలు చేస్తు కొంతమంది శాసనసభ్యులు బోయ వాల్మీకు లను ఎస్టీ జాబితాలో చేర్చాలని అసెంబ్లీలో మాట్లాడుతుంటే ఆదివాసి రిజర్వుడ్ స్థానాల నుండి గెలుపొందినటువంటి ఆదివాసి ఎమ్మెల్యేలు మౌనం పాటించడం బాధాకరం, మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందినటువంటి మాశ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడి గోవింద రావు,పలాస నియోజవర్గం ఎమ్మెల్యే గౌతు.శిరీష,మరియు ఆముదాలవలస నియోజవర్గ ఎమ్మెల్యే కూన.రవికుమార్ ఈముగ్గురు ఆదివాసి సమస్యల పైన శ్రీకాకుళం జిల్లాకు ఐటీడీఏ కోసం అసెంబ్లీలో గళం ఎత్తడం చాలా ఆనందదాయకమని వీరిని చూచైనా ఆదివాసి సమస్యల పైన అసెంబ్లీలో మాట్లాడాలని ప్రస్తుత ఏడు మంది ఎస్టీ శాసనసభ్యులకు గుర్తు చేశారు. ఇలాంటి ప్రయత్నాలని ఆదివాసీలంతా ఐక్యంగా ఎదుర్కోవాలని ఆయన పిలుపునిచ్చారు.నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిపక్ష హోదాలో ఎన్నికల ప్రచారంలో పలాస బహిరంగ సభ పాతపట్నం బహిరంగ సభలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే శ్రీకాకుళం జిల్లాకు ఐటిడిఏ ఇస్తామని మాటఇచ్చారని మాటను నిలబెట్టుకోవాలని వాబ.యోగి ప్రభుత్వానికి గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు వంకల.మాధవరావు,కె.కళ్యాణ్ కృష్ణకె. పొలారి ఐ ఎఫ్ టి యు ప్రధాన కార్యదర్శి,సర్పంచులు,జమ్మయ్య,భాస్కర్ రావు,పాపారావు,ఆదివాసి సంక్షేమ పరిషత్ సభ్యులు గణేష్,శ్రీను, మన్మధ, సూరపు నాయుడు ,సోమేశ్,మోహన్,జి. పద్మ,జి. బుజ్జి,గొద్దురు.ప్రమీల,ఆదివాసి మహిళలు పాల్గొన్నారు. ధర్నా అనంతరం గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టర్ సదా భార్గవిని కలిసి వినతి పత్రం అందజేశారు.

పది పరీక్షలకు నలుగురు విద్యార్థులు గైర్హాజర్

ఎంఈవో ధనుంజయ మజ్జి

కవిటి, మార్చి 17(ఆంధ్రప్ర): మండలంలోని అయిదు పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలు విజయవంతంగా ప్రారంభం అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ధనంజయ మజ్జి తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం బాలుర ఉన్నత పాఠశాల రాజపురం, కవిటి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ,కవిటి ఎస్ వి జే వి ఎన్ హెచ్ ఎస్ , బొ రివంక జడ్.పి.హచ్ ఎస్, బెలగాం జడ్పిహచ్ఎస్ పాఠశాలల్లో 10 వ తరగతి పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షలకు గాను 1018 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 1014 మంది పరీక్షలకు హాజరయ్యి నలుగురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఎంఈఓ ధనుంజయ మజ్జి తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు కల్పించామని తెలియజేశారు.

ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలు

సోంపేట, మార్చి 17(ఆంధ్ర ప్రభ): మండలంలోని ఐదు పాఠశాలల్లో పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అయినట్లు మండల విద్యాశాఖ అధికారి ఎస్ జొరాడు తెలిపారు. ఈ మేరకు సోమవారం ప్రారంభమైన 10వ తరగతి పరీక్షలకు సోంపేట ఏపీ మోడల్ స్కూల్, సోంపేట జిహెచ్ఎస్, సోంపేట జడ్.పి.హెచ్.ఎస్, బారువ జిహెచ్ఎస్, మామిడిపల్లి జిహెచ్ఎస్, అయిదు సెంటర్లలో తెలుగు, ఒరియా మాధ్యమాలలో పరీక్షలు నిర్వహించగా మొత్తం 1063 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 1058 విద్యార్థులు హాజరై ఐదుగురు విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

పాత పింఛను విధానం అమలుచేయాలి

రైల్వే శ్రామిక కాంగ్రెస్ నాయకుల ధర్నా

పలాస మార్చి 17 (ఆంధ్ర ప్రభ) : రైల్వేశాఖలో రద్దు చేసిన పాతపింఛను విధానాన్ని తిరిగి అమలు చేయాలని కోరుతూ గుర్తింపు పొందిన కార్మికసంఘం శ్రామిక్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం రైల్వేస్టేషన్ వద్ద ఒకరోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిసంఘ నాయకులు మాట్లాడుతు రైల్వేశాఖలో కొత్త ఉద్యోగాల నియామకం జరిపించాలని, పెండింగ్లో ఉన్న ట్రాక్ మెంటేనర్లసమస్యలుపరిష్కరించాలని, రన్నింగ్ స్టాఫ్కుపన్నుల నుంచి 70 శాతం అలవెన్సు మినహా యించాలని, రైల్వేలను కార్పోటీకరణ నుంచి తగ్గించాలని, ఒప్పంద ఉద్యోగ నియమ కాలను తగ్గించాలని డిమాండ్ చేసారు. శ్రీ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు రవిచౌదరి, విక్రమ్రామారావు, తమ్మినేని హరి, ఆర్.వెంకట రావు ఉద్యోగులు పాల్గొన్నారు.

పుస్తెలుతాడు చోరీ కేసు ఛేదించిన పోలీసులు

పలాస మార్చి 17 (ఆంధ్ర ప్రభ) : ఐటిఐ విద్యార్థి ఆన్లైన్లో బెట్టింగులుకట్టి రూ.1.10 లక్షల వరకూ కోల్పోవడంతో దాన్ని రాబట్టుకోవడానికి చైన్ఓ స్నాచర్ల్ గా మారాడు. కాశీబుగ్గ కోసంగిపురం శివాలయం వద్ద వృద్ధురాలు మెడలో తాళి బొట్టు చోరీ కేసును ఎంతో చాకచక్యంగా చేదించి కాశీబుగ్గ పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి దొంగిలించిన బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. కాశీబుగ్గ డీఎస్పీ వి.వెంకట అ ప్పారావు చోరీ విషయాన్ని సోమవారం మధ్యాహ్నం పోలీస్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెల్లడించారు. ఇచ్చాపురం మున్సిపాలిటీ పురుషోత్తపురంనకు చెందిన బంగారుబండి ప్రదీప్ అనే 19 సంవత్సరాల యువకుడు విశాఖపట్నం ఐటిఐలో చేరి సగంలో చదువుకు స్వస్తి పలికాడు. ఇంటివద్దే ఖాళీగా ఉండడంతో సెల్ఫోన్కు అలవాటు పడ్డాడు. ఆన్లైన్ గేమ్స్, బెట్టింగులు కడుతు కాలక్షేపం చేస్తుండేవాడు. ఈ క్రమంలో బెట్టింగుల్లో రూ.1.10 లక్షల వరకూ కోల్పోవడంతో ఇంటిలో తెలియకుండా ఆ నగదు తిరిగి ఇచ్చేందుకు తీవ్ర ప్రయత్నం చేసాడు. ఎక్కడా డబ్బులు సమకూరకపోవడంతో దొంగతనం చేసి ఆ డబ్బులు సేకరించాలని పథకం రచించాడు. ఈ క్రమం లో ఈ నెల 12వ తేదీన కిడ్నీ ఆసుపత్రి రోడ్డులో కోసంగిపురం గ్రామానికి చెందిన దుంపల యశోధ అనే వృద్ధురాలు తన భర్త అప్పన్న కిడ్నీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఆసుపత్రి నుంచి తిరిగి స్వగ్రామం వెళ్తుండగా ప్రదీప్ ఆమెను తన వాహనంలో స్వగ్రామం చేరుస్తానని మాయమాటలు చెప్పాడు. అనంతరం నిర్జీవ ప్రదేశానికి తీసుకువెళ్లి ఆమె మెడలో బంగారు ఆభరణాలు చోరీ చేసి ఉడాయించాడు. దొంగిలించిన బంగారాన్ని పలాస రైల్వేకాలనీలో నివాసం ఉంటున్న రుసువా కిరణ్కుమార్కు ఇవ్వగా దాన్ని కాశీబుగ్గ రెల్లివీధికి చెందిన పవర్ రంజిత్కు అమ్మకానికి ఇచ్చారు. రూ.1.77 వేలకు ఆభరణాలు అమ్మారు. ఇందులో కిరణ్కుమార్కు తన వాటాగా రూ.27 వేలు ఇవ్వగా మిగిలిన రూ.1.50వేలు నగదు ప్రదీప్ తీసుకున్నాడు. వాటాలు సక్రమంగా పంచుకొని ఎవరిదారిన వారు వెళ్లిపోయారు. ఇదిలా ఉండగా ప్రదీప్ ఆయన వాటాకు వచ్చిన నగదు కూడా ఆన్లైన్ బెట్టింగులు కట్టి పోగొట కోవడంతో తన బాబాయ్ వరుసయిన కిరణ్కుమార్ వద్దకు రూ.10వేలు కావాలని ఆదివారం పలాస చేరుకున్నాడు. బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు బృందాలుగా ఏర్పడి ఇచ్చాపురం, శ్రీకాకుళం వైపు వెతుకుతున్న క్రమంలో బంగారుబండి ప్రదీప్ తారాసపడ్డాడు. అన మానంతో ఆయన్ను పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో చైన్స్నాచింగ్ విషయాన్ని వెల్లడిం చాడు. వెంటనే ఆయన్ను అరెస్టు సోమవారం పలాస కోర్టులో హాజరుపరుస్తున్నామని డీఎస్పీ తెలిపారు. కేసు ఛేదించిన పోలిసు సిబ్బందికి అభినందనలు తెలిపారు.

APTUS

ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్

8బి, దోషి టవర్స్, 205, పూనమల్లె హైరోడ్, కీల్పాక్, చెన్నై-600 010. ఫోన్ నెం.044-4565 0003

స్వాధీనత ప్రకటన

అనుబంధం-IV (సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్)రూల్స్ 2002 యొక్క రూల్ 8(1)క్రింద)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద దిగువ సంతకందారు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయినందున మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ రుణగ్రహీతలు **1.శ్రీమతి వెంకట రమణమ్మ మల్లా మరియు 2. శ్రీ ఈశ్వరరావు** వీరికి **డిమాండ్ నోటీసు తేదీ: 19-11-2024** జారీ చేసి సదరు నోటీసు అందిన తేదీ నుండి **60 రోజుల లోపు ఎల్ఎపి నిర్మాణ లోన్ ఖాతా నెం.లు : ARAJAM0117369** కొరకు నోటీసులో పేర్కొన్న **మొత్తం రూ.6,34,486/- (ఆరు లక్షల ముప్పై నాలుగు వేల నాలుగు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే)** తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది.

రుణగ్రహీతలు మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయునదీ ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతడు /ఆమెకు సంక్రమించిన అధికారాలను ఉపయోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంత కందారు **14వ రోజు మార్చి, 2025న "లాంఛనప్రాయంగా స్వాధీనం"** చేసుకోవడం జరిగింది.

ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా ఆస్తితో ఎలాంటి లావాదేవీలు జరుపకూడదు. ఒకవేళ ఆస్తితో ఏవేని లావాదేవీలు జరిపితే **మొత్తం రూ.6,65,491/- (ఆరు లక్షల అరవై ఐదు వేల నాలుగు వందల తొంభై ఒక్క రూపాయలు మాత్రమే) 21-02-2025** నాటికి మరియు ఆపై వడ్డీ కొరకు **ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్** వారి ఛార్జీకి లోబడి ఉండగలదు.

హామీగల ఆస్తులు విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క ఉపసెక్షన్ (8) యొక్క నిబంధనలను రుణగ్రహీతల దృష్టికి తీసుకు రావడం జరుగుచున్నది.

స్థిరాస్తి వివరణ

ప్రతిపాదిత నిర్మాణం (748చ.అ.లు) భవనం, ల్యాండ్ మార్క్ శ్రీరామ గుడి దగ్గర, సర్వే నెం.191-18 కలిగి బయ్యన్నపేట గ్రామం, పెద్దరావుపల్లి రెవిన్యూ గ్రామం మరియు పంచాయతీ, లావేరు మండలం, జాయింట్ సబ్రిజిస్ట్రార్ రణస్థలం, శ్రీకాకుళం జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద గల స్థల విస్తీర్ణం 83.11చ.గ.లు (లేదా) 69.81 చ.మి.లు యావత్తు. ఆస్తి ప్రస్తుత సరిహద్దులు : భూమి మరియు భవనం మరియు సదరు ఆస్తికి జతపర్చిన అన్ని ఇతర అనుబంధాలు. **సరిహద్దులు: ఉత్తరం:** దారి, **దక్షిణం:** దారి, **తూర్పు:** కొన్ని కన్నుబాబు యొక్క ఖాళీ స్థలం, **పడమర:** పంచాయతీ సిసి రోడ్డు

తేది : 14-03-2025 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం : బయ్యన్నపేట ఆప్టస్ వాల్యూ హౌసింగ్ ఫైనాన్స్ ఇండియా లిమిటెడ్

పాఠశాలకు లాప్టాప్ వితరణ

సోంపేట, మార్చి 17(ఆంధ్ర ప్రభ):బారువ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కు బారువా బత్తుల వీధి కి చెందిన ఎస్ఎంసి సభ్యులు లాప్ టాప్ వితరణగా అందజేశారు . విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పిల్లలకు టెక్నాలజీ నేర్పించడం కోసం పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసి లాప్ టాప్ వితరణ గా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రట్టి అప్పారావు, ఎస్ఎంసి చైర్మన్ నేలవేణి , వైస్ చైర్మన్ రాజు , ఎస్ఎంఎస్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని రైలు ఢీకొని వ్యక్తి మృతి

సోంపేట, మార్చి 17 (ఆంధ్ర ప్ర) మండలం లోని బారువ రైల్వే స్టేషన్ నమీపంలో సోమవారం గుర్తు తెలియని రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందినట్లు జీఆర్పీ ఎస్ఐ షరీఫ్ తెలిపారు . ఈ మేరకు సోమవారం విషయాన్ని తెలుసుకున్న పలాస జీఆర్పీ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతుడు బారువ గ్రామం యజ్జల వీధికి చెందిన నెయ్యిల అశోక్ కుమార్(34) గా గుర్తించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టానికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జీఆర్పీ ఎస్ఐ షరీఫ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు .

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్

నమోదిత కార్యాలయం : 501, సల్కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ - 110025
సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్సి366027

వేలం ప్రకటన

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే నర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు ఆభరణాలు వేలం చేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా **27 మార్చి, 2025**న మ॥03.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

క్ర. సం.	శాఖ	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	తండ్రి/ భర్త లేదా భార్య పేరు	చిరునామా	ఖాతా తెరచిన తేది	చెల్లించవలసిన మొత్తం
1.	జూబ్లీహిల్స్	103942513749	పాలవలస సురేష్	తండ్రి చిరంజీవి	1-247 కాలని కేదారి పురం పోస్ట్ చినంచల శ్రీకాకుళం ఆంధ్రప్రదేశ్ 532221	12-11-2024	131,927.01
2.	జూబ్లీహిల్స్	103942513848	కొమర ఉపేంద్రరావు	తండ్రి నారాయణ కుమారి	సిగలపుట్టుగ గంగువాడ హరిపురం బేతాలపుర, శ్రీకాకుళం ఆంధ్రప్రదేశ్ 532243	16-11-2024	107,710.64

వేలం తేది : 27 మార్చి, 2025న మ॥03.00గం॥లకు

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్